# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 225 | సోమవారం 11 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## 'ఓట్ చోరీ'

### వెబ్ సైట్ ఆవిష్కరించిన రాహుల్ గాంధీ




- ఈసీఐకి వ్యతిరేకంగా 'ఓట్ చోరీ' పేరుతో
- రాహుల్ గాంధీ ప్రచారం డిజిటల్ ఓటర్ల
- జాబితా విడుదల చేయాలని డిమాండ్
- ప్రజల మద్దతు కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మిస్డ్ కాల్ నంబర్ విడుదల
- సోమవారం ఈసీఐ కార్యాలయానికి ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీ
- రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన ఎన్నికల సంఘం
- ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

2లో

# సీమలో కృష్ణమ్మ పరవళ్లు

రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి తన మనసు పులకరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం 'ఎక్స్' వేదికగా నీటి ప్రవాహల వీడియోను పోస్టు చేశారు. 'ప్రతి ప్రాజెక్టు నిండేలా.. ప్రతి చెరువుకూ నీరందేలా.. చివరి భూములను సైతం తడిపేలా.. అత్యధిక సామర్థ్యంతో హంద్రీ-నీవా కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతన్నల ఆశలను, ఆకాంక్షలను తీరుస్తున్నాయి. రికార్డు సమయంలో కాల్వల విస్తరణ చేపట్టిన కారణంగానే ఈ సీజన్లో చివరి భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోంది. రైతుల సంతోషం మా సంకల్పానికి మరింత బలాన్నిస్తోంది' అని ట్వీట్ చేశారు.



నా మనసు పులకరిస్తోంది!: సీఎం చంద్రబాబు

## చంద్రబాబు అప్రజాస్వామికవాది: జగన్



సీఎం చంద్రబాబు ఓ అప్రజాస్వామిక, అరాచకవాది అంటూ వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శించారు. ఆయన రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, మనసును గెలుచుకుని రాజకీయాలు చేయరంటూ ఆదివారం 'ఎక్స్' పోస్టులో ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న తరుణంలో జగన్ ఈ ట్వీట్ చేశారు.

## ట్రంప్‌పై పరోక్ష వ్యాఖ్యలతో విరుచుకుపడిన రాజ్‌నాథ్ సింగ్

- భారత్ ఎదుగుదలను ఓర్వలేక కుట్రలు చేస్తున్నారంటూ రాజ్ నాథ్ సింగ్ ఫైర్
- భారత్ అభివృద్ధిని జీరించుకోలేకపోతున్నారని విమర్శలు
- భారత్ ఎదగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని స్పష్టీకరణ

2లో



భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా

## దొంగ మస్టర్లకు చెక్!

- ఏఐ సాయంతో ఉపాధి అక్రమాలకు అడ్డుకట్ట
- జిల్లాలో ఉపాధి కూలీలు 5.57 లక్షల మంది



2లో



## ఏపీలో తెలంగాణ మంత్రులు

- ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి, వాకిటి శ్రీహరి
- మంగళగిరిలో పవన్ హెలీప్యాడ్ వినియోగం
- స్వాగతం పలికిన ఎమ్మెల్సీ హరిప్రసాద్

ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ మంత్రులు ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేశారు. ఆదివారం హెలీకాప్టర్‌లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి గుంటూరు జిల్లా మంగళగిరి చేరుకున్నారు. ఇందుకోసం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయం పక్కనే ఉన్న హెలీప్యాడ్‌ను వారు ఉపయోగించుకున్నారు. ఈ హెలీప్యాడ్‌ను పవన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నారు. మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులకు పవన్ కల్యాణ్ తరపున జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఆ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. తిరుగు ప్రయాణంలో వారితో పాటు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం : మంత్రి పొంగులేటి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

2లో




- కేజీబీవీ, మోడల్ స్కూళ్ల హాస్టళ్లలో అందని బెడ్‌షీట్లు
- ఇంటి నుంచి తెచ్చుకుంటున్న విద్యార్థినులు
- కాస్మెటిక్ చార్జీలకు మంగళం
- తల్లిదండ్రులపై అదనపు భారం

2లో

బాలికల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది.. విద్యార్థినుల సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నా క్షేత్రస్థాయిలో అంతంత మాత్రమే అమలు అవుతోంది. విద్యార్థినుల కనీస అవసరాలు కూడా తీర్చలేకపోతున్నారు. ఎప్పుడో పాఠశా లలు ప్రారంభించినప్పుడు ఇచ్చిన బెడ్‌షీట్లే వాడాల్సిన దుస్థితి నెలకొంది. ఏళ్లకు ఏళ్లుగా వాటిని వినియోగిస్తుండటంతో అవి పూర్తిగా పాడైపోయాయి. దీంతో చాలా మంది విద్యార్థినులు ఇళ్ల నుంచి బెడ్‌షీట్లు తెచ్చుకుంటున్నారు. ఇటీవలే ప్రభుత్వం హాస్టళ్లకి అవసరమైన వంట సామగ్రి, వస్తువులను సరఫరా చేసింది. అయితే బెడ్‌షీట్లు ఇవ్వడం మాత్రం మరిచారు. గతంలో కాస్మెటిక్ చార్జీలను ఇచ్చేవారు. వాటికి కూడా ప్రస్తుతం మంగళం పాడారు.

# పులివెందులలో హైవోల్టేజీ



- జడ్పీటీసీ ఉప ఎన్నిక కాక
- అనూహ్యంగా పుంజుకున్న టీడీపీ
- ఇంటింటి ప్రచారం చేసిన మంత్రులు

2లో

- ఓటుకు 5 వేలు పంచుతున్న వైసీపీ
- ఒంటిమిట్టలోనూ హెూరాహెూరీ
- ముగిసిన ఉప ఎన్నికల ప్రచారం
- రేపే పోలింగ్.. భారీ బందోబస్తు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తెలినీలాపురం పక్షుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



2లో

## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి పెమ్మసాని



రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధునికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, స్వయంగా కట్టుకట్టి తన కాన్వాయ్‌లోని ఓ కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల సీసీఎల్ ఫ్యాక్టరీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళుతున్న పెమ్మసాని.. రేవేంద్రపాడు వద్ద రోడ్డు పక్కనే రక్తపు

2లో

## హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం సూచన



2లో

# 'ఓట్ చోరీ' వెబ్ సైట్ ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారు. "వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనసూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా %జశీవఎష్ట్రశీతీఱ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు.గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని ఆగస్టు 8న బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈసీఐని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అలా చేయడంలో విఫలమైతే, ఎన్నికల మోసాన్ని ఈసీఐ కప్పిపుచ్చినట్లే అవుతుందని, అది నేరంతో సమానమని ఆయన హెచ్చరించారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం "ఆధారరహితమైనవి"గా కొట్టిపారేసింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఈసీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, రేపు సోమవారం నాడు పార్లమెంట్ కాంప్లెక్స్ నుంచి ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించడానికి రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారు. ఈసీఐ అధికారులతో సమావేశం కోసం కూటమి నేతలు ఇప్పటికే సమయం కోరినట్లు సమాచారం. అదే రోజు రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఐక్యంగా పోరాడేందుకు విపక్షాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి.

# పులివెందులలో హైవోల్టేజీ

కడప జిల్లాలో ఉప ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకుంది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏడు సీట్లలో కూటమి అభ్యర్థులను గెలిపించి వైసీపీకి ప్రజలు షాక్ ఇచ్చారు. దానినుంచి తేరుకోకముందే పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ స్థానాలకు 12న జరగనున్న ఉప ఎన్నికలు జగన్ అండ్ కోకు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ రెండూ గతంలో వైసీపీ సిటింగ్ స్థానాలే. నోటిఫికేషన్ వెలువడేంత వరకు గెలుపుపై వైసీపీ నాయకులు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. అయితే ఇప్పుడు టీడీపీ అనూహ్యంగా పుంజుకోవడం వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. సీఎం చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇద్దరూ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఉప ఎన్నికల పోరు అసెంబ్లీ ఎన్నికలకు మించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. గెలుపు కోసం వైసీపీ నేతలు మంచినీళ్ల ప్రాయంలా ఓటుకు నోట్లు వెదజల్లుతున్నారు. మరోవైపు మంత్రులు సవిత, పార్థసారథి, బీసీ జనార్దనరెడ్డి, ఫరూక్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ సీఎం రమేశ్, కడప జిల్లా ఎమ్మెల్యేలతో పాటు ఇతర జిల్లాల ఎమ్మెల్యేలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసింది. మంగళవారం ఉప ఎన్నికల నేపథ్యంలో పులివెందుల, ఒంటిమిట్టల్లో 700 మంది చొప్పున పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కడపలోనే మకాం వేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**పులివెందులలో సీన్ రివర్స్** పులివెందులలో మొత్తం 10,600 ఓట్లు ఉన్నాయి. టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతారెడ్డి పోటీ చేస్తుండగా వైసీపీ నుంచి హేమంత్‌రెడ్డి బరిలో ఉన్నారు. నోటిఫికేషన్‌కు ముందు వరకూ ఇక్కడ టీడీపీ నామమాత్రంగా ఉండేది. అయితే బీటెక్ రవి సతీమణిని బరిలోకి దించడంతో పాటు వైసీపీ నుంచి కీలక నేతలను పెద్దఎత్తున పార్టీలోకి తెచ్చుకోవడంతో టీడీపీ ఒక్కసారిగా బలం పుంజుకుంది. వైసీపీ తరపున ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన ఆ పార్టీ నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. సొంత గడ్డలో వైసీపీ ఇంత విస్త ృతంగా ప్రచారం చేయడంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీలో ఓటమి భయం కనిపిస్తోందని పరిశీలకులు పేర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవ్వనంత స్థాయిలో ఇప్పుడు ఓటుకు రూ.5వేలు చొప్పున పంపిణీ చేస్తుండటమే దీనికి నిదర్శనమని చెబుతున్నారు.

**ఒంటిమిట్టలో నువ్వా నేనా..** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీ నువ్వా నేనా అన్నట్లు మారింది. ఇక్కడ మొత్తం 24,606 ఓట్లు ఉన్నాయి. టీడీపీ నుంచి అద్దలూరు ముద్దు క ృషా?రెడ్డి, వైసీపీ నుంచి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి పోటీలో ఉన్నారు. ఇక్కడ టీడీపీ అభ్యర్థిని ఆలస్యంగా ఎంపిక చేశారు. మంత్రుల ప్రచారం కూడా ఆలస్యంగా మొదలైంది. ఒంటిమిట్టలో కూడా వైసీపీ నుంచి పలువురిని టీడీపీలో చేర్చుకున్నారు. ఇక్కడ వైసీపీ నాయకులు ఓటుకు రూ.3వేలు వంతున పంపిణీ చేశారు.



# దుప్పట్లు ఏవీ..?

ప్రభుత్వం బాలికల విద్యకు ప్రోత్సహిస్తున్నా వారికి అందాల్సిన సంక్షేమం మాత్రం అందడం లేదు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ), మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులు దుప్పట్లు లేక అవస్థలు పడుతున్నారు. ఎప్పుడో ఈ స్కూళ్లు ప్రారం భించిన కాలంలో ఇచ్చిన బెడ్‌షీట్లు ఇంకా వాడుతున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం దుప్పట్లు సరఫరా కాలేదు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, గురుకులం వంటి సంక్షేమ హాస్టళ్లకు ప్రతియేటా బెడ్ సీట్లను ప్రభుత్వం సరఫరా చేస్తున్నా ఈ రెండు బాలికల హాస్టళ్లకు మాత్రం సరఫరా చేయలేదు. దీంతో విద్యార్థినులు ఇళ్ల నుంచే బెడ్‌షీట్లు తెచ్చుకుంటున్నారు. ఇటీవలే హాస్టళ్లకి అవసరమైన వంట సామగ్రి, వస్తువులను సరఫరా చేసింది. అయితే విద్యార్థినులకు అవసరమైన వాటిని మాత్రం సరఫరా చేయడం మరిచింది. జిల్లాలో 26 కేజీబీవీ బాలికల విద్యాలయాలు ఉండగా 7075 మంది విద్యార్థినులు, మోడల్ స్కూల్ (కేజీబీవీ టైప్-4) బాలికల హాస్టళ్లు 16 ఉండగా అందులో 1416 మంది విద్యార్థినులు వసతి పొందు తున్నారు.

**ఆరేళ్లుగా నిలిపివేశారు..** గతంలో కేజీబీవీ, మోడల్ హాస్టల్స్ విద్యార్థినులకు ప్రతినెలా కాస్మెటిక్ చార్జీల కోసం ఒక్కో విద్యార్థికి రూ.100 చొప్పున మంజూరు చేసేది. వాటిలో స్నానం సబ్బులు, బట్టల సబ్బులు, కొబ్బరినూనె, స్టే ఫ్రీ, టూత్ పేస్ట్, ఫేస్ పౌడర్, కలిపి మొత్తం ఆరు రకాల వస్తువులు సరఫరా చేసేవారు. వాటిని కూడా ఆరేళ్లుగా నిలిపివేయడంతో ప్రతినెలా తల్లిదండ్రులపై భారం పడుతుంది. కూటమి ప్రభుత్వంలోనైనా విద్యార్థినులకు అవసరమైన బెడ్ షీట్లు, కాస్మెటిక్ చార్జీలు మంజూరయ్యేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరుతున్నారు.

**ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తాం** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ హాస్టళ్లకి త్వరలోనే బెడ్స్ పంపిణీ చేస్తాం. ఇక బెడ్ షీట్లు, కాస్మోటిక్ చార్జీల విషయంపై ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్తాం.

**స్నేహలత, జీసీడీవో సమగ్రశిక్ష, కర్నూలు**

**మంత్రి నారా లోకేశ్ ద ృష్టి సారించాలి..** ప్రభుత్వం ప్రతియేటా ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు బెడ్ షీట్లు సరఫరా చేస్తున్నా కేజీబీవీ, మోడల్ గర్ల్స్ హాస్టళ్ల విద్యార్థినులకు మాత్రం సరఫరా చేయడం లేదు. కాస్మోటిక్ చార్జీలకు మంగళం పలకడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. మంత్రి నారా లోకేశ్ ద ృష్టి సారించి విద్యార్థులకు బెడ్‌షీట్లు, కాస్మోటిక్ చార్జీలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలి.

# దొంగ మస్తర్లకు చెక్!

ఉపాధి హామీ పథకంలో దొంగమస్తర్లకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఏఐ ముఖ ఆధారిత హాజరు అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో పది మంది పనిచేస్తుంటే 50 మందికి మస్తర్లు వేసి నిధులు పక్కదారి పట్టించేవారు. ఫీల్డ్ అసిస్టెంట్లూ పట్టించుకునేవారు కాదు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు నేషనల్ మస్తర్ మోనటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) ఆధ్వర్యంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞాన ప్రక్రియ అందుబాటులోకి రానుంది.

**ముఖ ఆధారిత హాజరు ఇలా..** జిల్లాలో 27 మండలల పరిధిలో మొత్తం 3.77 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 5.57 లక్షల మంది ఉపాధి కూలీ పనులు నిర్వహిస్తున్నారు. వీరందరికీ ముఖ ఆధారిత హాజరు విధానంలో కూలీల ఫొటో మొబైల్‌లో ముందుగా తీసి ఎన్ఎంఎంఎస్ అప్‌లోడ్ చేస్తారు. ఉదయం, సాయంత్రం పని ప్రదేశంలో కూలీ ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. ఒకరి తరపున మరొకరు హాజరైతే ఫొటోలను యాప్ అనుమతించదు. ఒకే పేరుతో మూడు, నాలుగు చోట్ల వేర్వేరు పేర్లతో హాజరైనా కుదరదు. క్షేత్రస్థాయిలో తప్పుడు మస్తర్లు వేయడానికి వీలుపడదు.

**గతంలో భారీ అవకతవకలు** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గత ఐదేళ్లలో దాదాపు రూ.10 కోట్లు మేర అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన గ్రామస్థాయి నేతలు, క్షేత్రస్థాయి సిబ్బంది కుమ్మక్కై దొంగ మస్తర్లు ద్వారా దోచేశారు. ఇలాంటి అక్రమాలను కట్టడి చేసేందుకు ముఖ హాజరు ఉపయోగపడుతుందని, దీనిపై ఉపాధి హామీ సిబ్బందికి ఇటీవల శిక్షణ ఇచ్చారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం... తెలంగాణలో మరింత తీవ్ర రూపం దాల్చనున్న వర్షాలు

ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆగస్టు 13 నాటికి అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆదివారం ప్రకటించింది. దీని ప్రభావంతో తెలంగాణలో వర్షాలు తీవ్రరూపం దాల్చనున్నాయని తెలిపింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఈ విషయంపై స్పందిస్తూ, హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ఎక్స్ వేదికగా తెలిపారు. భారీ వర్షాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని కార్యాలయాలు ఆగస్టు 13, 14 తేదీల్లో పనివేళల్లో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు, ఆగస్టు 13న ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అదే రోజు హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడనున్నాయి. ఆగస్టు 14న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే హైదరాబాద్ సహా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం తర్వాత, ఆదివారం కూడా వర్షాలు కొనసాగాయి. దీంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగరవాసులను హెచ్చరించారు.

# ఆగస్టు 15 నుంచి విజయవాడలో 'యువ ఆంధ్ర ఛాంపియన్ షిప్'

**విజయవాడలో యువ ఆంధ్ర కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2025**

**ఆగస్టు 15 నుంచి 25 వరకు టోర్నమెంట్ నిర్వహణ**

**తెలుగు కబడ్డీ లీగ్‌కు ఫీడర్ టోర్నీగా గుర్తింపు**

**రాష్ట్రంలోని ఎనిమిది జట్ల మధ్య 46 మ్యాచ్‌ల పోరు**

**ప్రతిభ చాటిన ఆటగాళ్లకు తెలుగు లీగ్‌లో అవకాశం**

**ఫ్యాన్‌కోడ్‌లో హిందీ, తెలుగులో మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం**

ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అభిమానులకు శుభవార్త. రాష్ట్రంలోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో 'యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్ 2025'కు రంగం సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న ప్రతిష్టాత్మక తెలుగు కబడ్డీ లీగ్‌కు ముందు ఈ టోర్నమెంట్ ఒక ప్రవేశ ద్వారంలా పనిచేయనుంది. ఆగస్టు 15వ తేదీ నుంచి విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఈ కబడ్డీ సమరం ప్రారంభం కానుంది. మొత్తం 11 రోజుల పాటు సాగే ఈ టోర్నమెంట్ ఆగస్టు 25న ముగుస్తుంది. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. ఈ జట్ల మధ్య మొత్తం 46 హెూరాహెూరీ మ్యాచ్‌లు జరగనున్నాయి. కబడ్డీ ప్రియుల కోసం ఈ మ్యాచ్‌లన్నీ ఫ్యాన్‌కోడ్ వేదికగా హిందీ, తెలుగు భాషల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. ఈ ఛాంపియన్‌షిప్ ప్రాముఖ్యత గురించి యువ కబడ్డీ సిరీస్ సీఈఓ వికాస్ గౌతమ్ మాట్లాడుతూ... "ఈ ఏడాది చివర్లో జరగనున్న తెలుగు కబడ్డీ లీగ్‌కు యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్ ఒక ఫీడర్ టోర్నమెంట్‌గా నిలుస్తుంది. ఇందులో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ఇది ఒక సువరా?వకాశం. ఇక్కడ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, తెలుగు కబడ్డీ లీగ్‌కు అర్హత సాధించవచ్చు. తద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, ప్రొఫెషనల్ కబడ్డీలో తమ కలలను సాకారం చేసుకోవచ్చు" అని వివరించారు.




# ట్రంప్‌పై పరోక్ష వ్యాఖ్యలతో విరుచుకుపడిన రాజ్‌నాథ్ సింగ్

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత వస్తువులపై 25 శాతం సుంకం విధించిన నేపథ్యంలో, కొన్ని దేశాలు భారత ఆర్థిక పురోగతిని అసూయతో చూస్తూ, దాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. "కొందరు 'బాస్'లు భారతదేశం వేగంగా అభివ ృద్ధి చెందుతున్న వేగాన్ని జీరి?ంచుకోలేకపోతున్నారు. మనమే అందరికీ బాస్ అయితే, భారత్ ఇంత వేగంగా ఎలా అభివ ృద్ధి చెందుతోందని వారు అనుకుంటున్నారు?" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా, ఉమరియా గ్రామంలో బీఈఎంఎల్ (%దీజుమీ%) కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కొన్ని దేశాలు భారతీయ ఉత్పత్తులను ఇతర దేశాల ఉత్పత్తుల కంటే ఖరీదైనవిగా చేయడానికి ప్రయత్నిస్తున్నాయి, తద్వారా ధరలు పెరిగితే ప్రపంచం వాటిని కొనడం మానేస్తుంది" అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. అయినప్పటికీ, "భారత్ ఇంత వేగంగా ముందుకు సాగుతోంది, ఇప్పుడు ఏ శక్తీ భారత్‌ను ప్రపంచంలో ఒక గొప్ప శక్తిగా ఎదగకుండా ఆపలేదు" అని ఆయన ధీమాగా చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ రంగంలో అదుతేమైన మార్పు వచ్చిందన్నారు. "ఒకప్పుడు ఆయుధాల నుంచి యుద్ధ విమానాల వరకు దిగుమతి చేసుకునేవాళ్ళం. కానీ ఇప్పుడు మనం వాటిని మన దేశంలోనే తయారు చేయడమే కాకుండా, ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఒకప్పుడు అతి తక్కువగా ఉన్న మన రక్షణ ఎగుమతులు ఇప్పుడు ఏకంగా రూ. 24,000 కోట్లకు పెరిగాయి. ఇది మన పెరుగుతున్న సామర్థ్యానికి నిదర్శనం" అని ఆయన వివరించారు. దేశ భద్రతను బలోపేతం చేయడంతో పాటు, రక్షణ రంగం దేశ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం : మంత్రి పొంగులేటి

కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివ ృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి పెమ్మసాని

మడుగులో పడి ఉన్న వ ృద్ధుడిని గమనించారు. వెంటనే కారు నిలిపి వ ృద్ధుని వద్దకు వెళ్లి స్థానికుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. చినవడ్లపూడికి చెందిన వెల్లా వెంకటేశ్వరరావు మోపెడ్‌పై వెళుతుండగా వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. రక్తం కారుతున్న వ ృద్ధునికి స్వయంగా కట్టుకట్టిన కేంద్ర సహాయ మంత్రి, తన కాన్వాయ్‌లోని ఓ కారులో వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివ ృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి కిం జరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మంత్రి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పంట ఉత్పాద కతను మెరుగుపరచేందుకు, మార్కెట్ సౌకర్యాల ను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొం దిస్తున్నామన్నారు. రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యే యమని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల రైతుల కు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశా మని అన్నారు. జిల్లాలో 2,74,208 మంది రైతులకు రూ.186 కోట్లు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరిగిందన్నారు. పంటల పెట్టుబడి ఖర్చుల కోసం పథకం నగదు ఉపయోగపడిందని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేయ డం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవ సాయశాఖ అధికారులు త్రినాథస్వామి, జగన్మోహ న్‌రావు, రైతులు, టీడీపీ నాయకులు కర్రి అప్పారావు, రోణంకి లీలామోహన్ తది తరులు పాల్గొన్నారు. అలాగే కొన్నాళ్లగా క్యా న్సర్ వ్యాధిలో బాధప డుతున్నాని ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవాలి మంత్రిని సంతబొ మ్మాళి మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన చల్లా రాజారావు కోరారు.

**పర్యాటక కేంద్రంగా.. తేలినీలాపురం** విదేశీ పక్షులకు అవాసంగా ఉన్న తేలినీలాపురంను పర్యా టక కేంద్రంగా మరింత అభివ ృద్ధి చేయనున్నట్టు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం రాత్రి ఆకస్మింగా తనిఖీ చేశారు. గత నెల 23న 'ఆంధ్రజ్యోతి'లో విదేశీ పక్షులకు విడిది ఎలా? అంటూ వచ్చిన కథనంపై స్పందించిన మంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏపీ టూరిజం ద్వారా అభివ ృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామ న్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. గ్రామ స్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. పర్యాటకులు సందర్శించేందుకు వీలుగా విడిది సౌకర్యం నిర్మాణం చేయాలని కోరారు. ఈ ప్రాం తంలో మూలపేట పోర్టు నిర్మాణం జరుగుతున్నం దున ఈ పారిశ్రామిక కేంద్రంగా మారబోతుంద న్నారు. మూలపేట నుంచి భోగాపురం విమానా శ్రయం వరకు రహదారి విస్తరణకు కేంద్రం సాను కూలంగా ఉందన్నారు. ఈయతో పాటు టెక్కలి ఆర్డీవో క ృష్ణమూర్తి, టీడీపీ నాయకులు ఎల్ఎల్ నాయుడు, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వశక్తి తో వ్యాపార రంగాల్లో రాణించాలి.





**రుచి,నాణ్యత,నమ్మకం తో కస్టమర్స్ ను ఆకర్షించాలి.**
**స్వశక్తిని నమ్ముకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు.**
**రాయల్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం.**
**టిడిపి యువనాయకుడు ఎం.ఏం.డి.ఫయాజ్ ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి.**

నంద్యాల (ప్రతినిధి. ఆగస్ట్ 10. పల్లె వెలుగు):యువత స్వశక్తితో వ్యాపార రంగాల్లో రాణించాలని టీడీపీ యువనాయకులు ఎన్.ఎం.డి.ఫయాజ్,ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు.స్థానిక అయ్యప్ప స్వామిదేవాలయం ప్రక్కన యువకులు శివ క ృష?,బాల క ృష?,గురు ప్రసాద్,మదన్ ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయల్ ఫుడ్ కోర్ట్ ను టీడీపీ యువనాయకులు ఎన్.ఎం.డి.ఫిరోజ్,ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి లు ప్రారంభించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యువత స్వశక్తితో వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు.వ్యాపారంలో రాణించాలంటే రుచి,నాణ్యత,నమ్మకంతో కస్టమర్స్ ను ఆకర్షించాలని అన్నారు.యువత స్వశక్తి నీ నమ్ముకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చున్నారు.నలుగురు యువకులు ప్రభుత్వ,ప్రవేటు ఉద్యోగాలను ఆశించకుండా తమతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్గించే ఉద్దేశంతో రాయల్ ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటుచేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.ప్రస్తుత సమాజంలో వ్యాపార రంగాల్లో పోటీ ఎక్కువగా ఉన్న యువత వ్యాపారాలపై మొగ్గు చూపాలన్నారు.ప్రస్తుతం అన్ని వర్గాలు కాసింత రిలాక్స్ కోసం తేనీటి విందు కోసం సరైన ప్రదేశాలు ఎన్నుకుంటున్నారన్నారు.ఈ నేపథ్యంలోనే చక్కటి వాతావరణం,విశాలమైన రాయల్ ఫుడ్ కోర్ట్ అందరికీ ఉపయోగపడుతుందన్నారు.కస్టమర్స్ ను ఆకర్షించేందుకు టేస్ట్ లో రాజి పడొద్దని అన్నారు.యువత వ్యాపార రంగాల్లో ముందుండి పలువురికి ఉపాధి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సోమశేఖర్, టిడిపి నాయకులు చంద్ర శేఖర్,వేణు,వెంకటేశ్వర్లు,కవిత,శ్రీలత ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టను అభివృద్ధి చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే ,మంత్రి ఎన్ఎండి ఫరూక్.





పల్లె వెలుగు నంద్యాల ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ రోజు ఒంటిమిట్టలో విస్త ృత ప్రచారం నిర్వహించారు . సీనియర్ టీడీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డీ ఫరూక్, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు , వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు , నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య కలిసి మూడవరోజు ఇంటింటి ప్రచారం చేపట్టి, ప్రభుత్వ పనితీరు ఏడాదిలో ప్రజలకు అందించిన సుపరిపాలనను వివరించి, కూటమి అభ్యర్థి అద్దలూరి ముద్దుక ృషా?రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ పేదలకోసం ప్రవేశపెట్టిన కూడు..గుడ్డ.. నీడ పథకాలు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీల్లో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే అని, ఆనాటి పథకాలను తలదన్నేలా మారిన కాలానుగుణంగా నేడు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాలు దేశానికే రోల్ మోడల్ గా నిలవడంతో పాటు ప్రజల మనసులు గెలిచాయి అన్నారు . చంద్రబాబు సుపరిపాలన.. సమర్థ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం, విశ్వాసమే ప్రతి ఎన్నికలో కూటమిపార్టీలకు విజయాన్ని కట్టబెట్టనుందని తెలిపారు ఈ ఉపఎన్నికల్లోకూడాప్రజలుకూటమిఅభ్యర్థుల్నిమంచిమెజారిటీతోగెలిపించబోతున్నారని అన్నారు.

# విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం.



**ఈనెల 13వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.**
**వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. విద్యార్థుల హక్కులను హరించేలా పాఠ శాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభు త్వం జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంబడుచుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాంబాబు, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్,నవీన్ మాట్లాడుతూ "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా,, ఇలాంటి అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు. ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేసే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా అని ప్రశ్నించారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర?యం ప్రభుత్వ నియంత ృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివ ృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ఎవరికోసం ఎవరి బాగో కోసం తీసుకువచ్చారు తెలపాలని డిమాండ్ చేశారు.. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీశైలం జలాశయం కు మళ్లీ వరద



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్... నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి మళ్లీ వరద ప్రవాహం కొనసాగుతున్నది శ్రీశైలం ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 1లక్ష 35 వేల 853 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 66 వేల 752 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉద ృతి కొనసాగుతుండటంతో శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 2 లక్ష 03 వేల 730 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 65 వేల 842 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 880.1 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 188.5754 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

# అదమా ఇండియా రైతుల అవగాహన సదస్సు






పల్లె వెలుగు నంద్యాల నంద్యాల పట్టణంలో ఆదమా ఇండియా వారు ఆదివారం రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అదమా ఇండియా వారు ఒక నూతన అధునాతన టెక్నాలజీతో కస్టోడియ ప్రైమ్ అయినటువంటి ఒక అదుతేమైనటువంటి శిలీంద్ర నాశిని రైతుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అదమా ఇండియా మార్కెటింగ్ హెడ్ శ్రీనివాసరావు , మరియు జనరల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి , మరియు సీనియర్ క్రాప్ మేనేజర్ శాంతి లత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది .ఇందులో భాగంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతాంగానికి చాలా ముఖ్యమైనటువంటి అదుతేమైన ప్రొడక్ట్స్ ను అందించినటువంటి ఈ కంపెనీ మరి కొత్త రూపంలో ఈ కస్టోడియ ప్రైమ్ తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. జనరల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు అనతి కాలంలోనే అదమా కంపెనీని అగ్రగామిగా చేసినటువంటి రైతు మహాశయులకు డీలర్ మహాశయులకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సీనియర్ క్రాప్ మేనేజర్ శాంతిలత మాట్లాడుతూ రాబోయే కాలానికి అదమా ఇండియా వారు, కస్టుడియో ప్రైమ్ లాంటి అనేకమైనటువంటి కొత్త ఉత్పాదనలు తీసుకొస్తూ రైతాంగానికి అనేక విధాలుగా ఉపయోగపడుతూ ఈ అధమ కంపెనీ ముందుకు తీసుకెళు ్తందని తెలియజేయడం జరిగింది. ఈ రైతు అవగాహన సదస్సుకు విచ్చేసినటువంటి రైతు సోదరులు ఈ కార్యక్రమం చాలా అదుతేంగా జరిగిందని మరియు ఇలాంటి ఉత్పాదనలు మరిన్ని తీసుకోరావాలని కంపెనీ యాజమాన్యానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా రైతులు స్వఛరేదంగా 1000 మందికి పైగా రావడం జరిగింది. ఇందులో ముఖ్యమైన డీలర్ మహాశయులు కూడా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి విజయవంతంగా చేసినటువంటి శేషాద్రి రెడ్డి నాగేశ్వరావు శివ కుమార్ రెడ్డి , మద్దిలేటి ఈ మీటింగ్ విజయం విజయవంతమైనందుకు ఆదమా ఇండియా టాప్ మేనేజ్మెంట్ హర్షం వ్యక్తం చేయడం జరిగినది.అదామ ఇండియా టాప్ మేనేజ్మెంట్ అందరు కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్
## సీఐ కిరణ్ కుమార్ రెడ్డి



పాణ్యం, ఆగస్టు 10,పల్లె వెలుగు: నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు,ప్రజారక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని సుగాలి మెట్ట గ్రామంలో ఆదివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.గ్రామంలో పోలీసులు సోదాలు నిర్వహించి,కొండలలో ఉన్న సారా బట్టీలను పగలగొట్టి 180 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేశారు.ఈ సందరరేగా గ్రామ ప్రజలతో సీఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు,సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని,గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు.యువత సత్ప్రవర్తన కలిగి మంచి పౌరులుగా ఎదగాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల రక్షణ కోసమే పోలీసులు అన్నివేళలా పాటుపడతారని పేర్కొన్నారు.నేర రహిత సమాజం,ప్రజా శ్రేయస్సు కోసం ప్రజలు,యువత పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు,ఎక్సైజ్ ఎస్సైలు,పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కొత్తూరు సుబ్బరాయునికి 10 గ్రాముల బంగారు పడిగె విరాళం

పాణ్యం ప్రతినిధి:: ఆగస్టు 10 (పల్లె వెలుగు) ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 10 గ్రాముల (1 తులం) బంగారు పడిగెను భక్తులు ఆదివారం విరాళంగా బహుకరించడం జరిగిందని, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎం.రామక్రిష? తెలుపారు. బనగానపల్లె పట్టణానికి చెందిన నవీన్ కుమార్ గీత దంపతుల కుమారుడు కుమార్తెలు రియాన్స్, రోహన్ వారికి శ్రీస్వామి వారు వారి ఇంటి ఇల వేల్పు కావడంతో ముక్కుబడిగా 10 గ్రాములు (తులం) బంగారు నాగపడిగెను. కుటుంబ సభ్యులతో విరాళంగా ఇచ్చారు. పడిగే విలువ సుమారు 1 లక్ష రూపాయలు . కలిగి వుంటుందని తెలుపారు,వారికి ఆలయ మర్యాదలతో ఆ స్వామి వారి అభిషేకములు, అర్జునల అర్చనలు విశేష పూజలు నిర్వహించి ప్రసాదము అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మిలటరి సుబ్బిరెడ్డి, ఆలయ సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నేడు 11వ తేదీన కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**
**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 10 (పల్లె వెలుగు) ఈ నెల 11న సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "%ఎవవనిశీయిఎ.ఖజూ.న్రశీజ.ఱఅ%" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మయన్మార్ లో కిడ్నాప్ కు గురైన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 11 మంది యువకులు ఉపాధి నిమిత్తం మయన్మార్ దేశానికి వెళ్లి అక్కడ కిడ్నాప్ కు గురికావడం భాధేస్తుందని, భాదిత కుటుంబాలకు ఉమ్మడి ప్రభుత్వం ద్వారా న్యాయం జరుగేలా చూస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బాధితులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఢిల్లీలోని హెూటల్ లీ మెరీడియన్ లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన కిడ్నాప్ కు గురైన 11 మంది యువకుల బంధువులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి తమ సమస్య వివరించారు. మయన్మార్ లో ఉపాధి కోసం వెళ్లి కిడ్నాప్ కు గురైయ్యారనీ బాధితులు స్వయానా తమ బాధను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద ృష్టికి తెచ్చారు. ఆమె బాధితులతో స్వయనా మాట్లాడి సమస్యను కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రి, ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే పరిష్కారం కోసం క ృషి చేస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

## హెూళగుందలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు



హెూళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 10 మీకు అండగా మేముంటాం. ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి కవాతు నిర్వహిస్తున్నామని ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి అన్నారు. ఆదివారం హెూళగుంద గ్రామంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు ఈర్లకట్ట, బస్టాండ్ వరకు కవాతు నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి అల్లర్లు స ృష్టించినా, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో మత ఘర్షణలు, శాంతి భద్రతల సమస్యలు వస్తే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపు చేయడంలో స్థానిక పోలీసులకు రాపిడ్ బలగాలు సహకరిస్తారన్నారు. కవాతులో ఆలూరు ఎస్సై మహబూబ్ బాషా, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.




## మండల టీడీపీ అధ్యక్షులు ఖాసీం వలి కి రాఖీ కట్టి పుట్టినరోజు శుభాకాంక్షలు

### టీడీపీ నాయకురాలు విజయలక్ష్మి
### మా టీడీపీ మహిళలు ఎప్పుడు మా నాయకుల కు అండగా నిలుస్తాం
### తెలుగుదేశం పార్టీ లో సోదరభావం కి మించిన సంపద లేదు
### తెలుగుదేశం పార్టీ సోదరులు అందరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు విజయలక్ష్మి.

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 10 నందవరం మండల టీడీపీ అధ్యక్షులు ఖాసీం వలి కి పుట్టినరోజు శుభాకాంక్షలు రాఖి తో చెప్పడం చాలా సంతోషం గా ఉంది అని టీడీపీ నాయకురాలు విజయ లక్ష్మి తెలిపారు. పార్టీ లోనే కాక బయట గొప్ప సామాజిక వేత్త గా మాట మంచి తనానికి సేవ గుణం లో ఖాసీం వలి అన్న తన కు తానే సాటి అని విజయలక్ష్మి తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని మనసూార్తిగా ఆకాంక్షిస్తూ మరెన్నో పదవులు కూడా వరించాలని మనసూార్తిగా కోరుకుం టున్నాను అని విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమం లో కనకవీడు ఈరన్న నాయకులు పరమేష్ గోవిందు లు పాల్గొన్నారు.





## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.




పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



# ప్రజల భద్రత,రక్షణ మరియు నేరాలు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్ నిర్వహణ.






### 68 మోటార్ సైకిళ్ళు 37 క్వాటర్ బాటిల్, 05 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని,సుమారు 180 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం. అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ళలో సోదాలు, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్.

పల్లె వెలుగు నంద్యాల.నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు, ప్రతి ప్రాంతంలో పోలీసులు ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం,నేరాల నియంత్రణలో భాగంగా నేటి తెల్లవారుజామున నంద్యాల జిల్లా వ్యాప్తంగా 08 పోలీసు స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1. నంద్యాల సబ్ డివిజన్ లో పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో సుగాలిమెట్ట గ్రామం మరియు నాటుసారా తయారు చేసే కొండ ప్రాంతాలలో నందు ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా 180 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది.

2. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శిరివెళ్ల సర్కిల్ రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మందలూరు గ్రామం నందు ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 11 మోటర్ సైకిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 3. డోన్ సబ్ డివిజన్ నందు జలదుర్గం, ఎన్. రాచర్ల ,బనగానపల్లి, డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లను, 25 క్వాటర్ బాటిల్లు,05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. 4. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిరేవుల గ్రామం నందు మరియు బ్రాహ్మణకోట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పగిడ్యాల గ్రామం నందు ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 24 మోటర్ సైకిల్లు 12 క్వాటర్ బాటిల్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లలో రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ?ంగా తనిఖీ చేసిన పోలీసులు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక చేశారు. అనంతరం రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు 112 కాల్ చేసి పోలీస్ శాఖకు సమాచారం అందించాలని,ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు.






## దేవరగట్టులో ప్రత్యేక పూజలు

### వర్షం అడిగిన భక్తులు
### మగే, ఉబ్బే, ఉత్తరం కార్తీలో వర్షం





హెూళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 10 దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు పంప స్వామి, మహేష్ స్వామి తెలిపారు. తెల్లవారు జాము నుండే స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అయిన జలాభి షేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, బండారు చందన అభిషేకం తో పాటు ఆకుపూజ నిర్వహించి పూలమాల లతో స్వామి, అమ్మవార్లను అలంకరించారు, భక్తులు సాష్టాంగ నమస్కారం చేస్తూ మహిళలు ప్రతి మెట్టుకు ఒక్కో టెంకాయ కొడుతూ, పూలు పెడుతూ, కర్పూరం, బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి ఎక్కి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి వారిని వర్షం అడిగిరు మూడు కార్తీలు వర్షం మగే, ఉబ్బే, ఉత్తరం కార్తీలలో వర్షాలు సంపూర?ంగా కురుస్తాయని తెలిపారు. గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకు ని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఉయ్యాలవాడ గ్రామం భూ సమస్యలకు సెటిల్మెంట్ల అడ్డ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ నాయకులకు మరియు తలారులకు సెటిల్మెంట్ల అడ్డాగా మారింది. ఉయ్యాలవాడ గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి ఎలాంటి రికార్డులు లేకపోయినా అక్రమంగా ఆన్లైన్ చేయుటకు అమాయక పేద రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకం నమోదు చేయాలంటే పొలం సమస్యను బట్టి పదివేల నుండి లక్ష రూపాయల వరకు డిమాండ్ చేస్తు లక్షలు దండుకుంటున్నారు. అసైన్మెంట్ భూములు అయితే అవి ఒరిజినల్ పట్టాదారుడా కాదా వారికి ఎలా సంక్రమించింది అని రికార్డులు చూడకుండానే ఇష్టానుసారంగా ఆన్లైన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉయ్యాలవాడ గ్రామంలో రెవెన్యూ అధికారులకు ముడుపులు ఇచ్చుకుంటేనే కార్యాలయంలోకి రావాలి అనే తీరుగా గ్రామ రెవెన్యూ అధికారి ప్రవర్తిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో తలారులు మరియు గ్రామ నాయకుల ప్రొదబల్యం తోనే గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ నాయకులు సెటిల్మెంట్లు నడుపుతున్నారు. అంతేకాకుండా ఈ సెటిల్మెంట్లన్నీ గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం నుంచే జరుగుతుండడం గమనార్హం. డబ్బులు ఇవ్వకపోతే ఎన్ని రోజులైనా సమస్య పరిష్కారం కాకుండా అధికారుల చుట్టూ తిప్పుకుంటూ చూస్తాంలే చేస్తాంలే అని చేతులు దులుపుకుంటున్నారు. భూమి లేని నిరుపేద రైతులకు అసైన్మెంట్ భూములను వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన భూములలో నేడు చేపడుతున్న సర్వే నంబర్లలో తమ హద్దులను చూపించకపోవడం లో జరుగుతున్న అవకతవకలతో పాటు ఇతరుల పేర్లను నమోదు చేసేందుకు రైతుల నుండి కాసులకు కక్కుర్తి పడుతూ ఆన్లైన్ చేస్తున్నారు. ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి చేసే తప్పిదాలకు కొంతమంది అమాయక రైతులు తమ పొలం హద్దులు ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రతిరోజు గ్రామ కార్యాలయం చుట్టూ తిరుగుతూ సతమతమవుతున్నారు. గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారులు మరియు తలారులు మీద పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు.

గత ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే కొంతమంది గ్రామ రెవెన్యూ అధికారులకు సర్వేయర్లకు కాసులు కురిపిస్తుంది గత ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తున్నామంటూ వసులకు పాల్పడగా ప్రస్తుతం ఎల్పీ నంబర్ల సవరణ విడదీయడానికి అందిన కాడికి దండుకుంటున్నారు. మీరు భూ సర్వే కోసం దరఖాస్తు చేశారు కదా నాలుగు రోజుల్లో చేసేస్తాం ఈలోపు కొంత డబ్బులు ఇస్తే ఫైల్ మొదలు పెడతాం. లేదంటే చాలా సమయం పడుతుంది తర్వాత రైతులకు మొహం ముందే చెబుతున్నారు. మీ భూమి సర్వే పూర్తయింది దస్త్రాలు మండల కార్యాలయానికి వెళ్లాలి పై అధికారులు పని పూర్తి చేయాలంటే కొంత ఎంత కొంత ఇచ్చుకోవాలి కదండీ త్వరగా చూడండి అని గ్రామ రెవెన్యూ అధికారి రైతుల నుంచి అందులో కాడికి దోచుకుంటున్నారు. సర్వేనంతరం వెబ్లాండ్ లో ఏర్పడిన భూమి తాలూకు ఎత్తుతగ్గులు ఎల్పి నంబర్లు సరిచేయడానికి విడదీయడానికి గ్రామ రెవెన్యూ అధికారి సర్వేయర్లు నగదును డిమాండ్ చేస్తున్నారు. ఓర్వకల్లు మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ప్రాంతాన్ని బట్టి గత ప్రభుత్వ హయంలో జరిగిన రీ సర్వేలో భూమీ సరిహద్దులు విస్తీర?ం మ్యుటేషన్, డివిజన్ పేర్లు సర్వే నంబర్లు రైతుల పేర్లు కొలతల్లో వ్యత్యాసం అంతర్జాలంలో నమోదు చేయకపోవడం పటాస్ సబ్ డివిజన్ చేయక భూమి మొత్తం ఒక రైతు పేరు మీద ఉన్నసర్వే నెంబర్లు ఇంకొక రైతు పేరున చూపడం వంటి సమస్య అనేక సమస్యలు




పరిష్కరించకపోవడం అమాయక పేద రైతుల నుంచి డబ్బులు డిమాండ్ చేయడం ప్రస్తుత రెవెన్యూ అధికారి తీరు. రైతులకు సమస్యలు లేకుండా చేయాలని ప్రభుత్వం ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి మరియు తలారులపై విచారణ చేపట్టి ఇలాంటివి పునరావ ృతం కాకుండా ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## ఇబ్రహీంపురంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ వీరేష్ గృహప్రవేశం

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విరుపాక్షి రెడ్డి



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 10** నందవరం మండల పరిధిలోని ఇబ్రహీంపురం గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయ వీరేష్ తన కొత్త గ ృహంలో గ ృహప్రవేశ మహోత్సవాన్ని ఆదివారం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , వైయస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని, బోయ వీరేష్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డీలర్ రాముడు, సక్కరప్ప, రాఘవరెడ్డి, దస్తగిరి, నల్లన్న, నరసింహులు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ ృహప్రవేశ వేడుకలో గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చోరీలకు పాల్పడిన నిందితుడు అరెస్టు.

### 16 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.

### కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో వివరాలు వెల్లడించిన... కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్.




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో, ఎస్ ఐ మోహన్ కిషోర్, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ %వాూ% ఖాద్రి, ఎస్ షాకీర్, కానిస్టేబుల్ లు ఎల్లా శివుడు, సుబ్బరాయుడు, లక్ష్మణ్ నాయక్ లు ప్రత్యేక బ ృందంగా ఏర్పడి, కర్నూలు నాల్గవ పట్టణం పరిది లో ఆర్టిసి బస్ స్టాండ్ నందు జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ ల పై వచ్చిన ఫిర్యాదుల పై నమోదైన కేసులు, ల పై దర్యాప్తు ను కొనసాగించగా నేరములకు పాల్పడిన నిందితుడు గా ఉన్న గున్న అంజి, వయసు సుమారు 20 సం లు, రాముల వారి వీధి, సిద్దాపురం గ్రామము, ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా వాసి గా గుర్తించి అతన్ని పట్టుకొనడానికి ఆత్మకూరు, సిద్దాపురం, నంద్యాల, తదితర ప్రాంతాల్లో మాటు వేసారు. కర్నూల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త బస్టాండ్ ఏరియా నందు బ్యాగ్ లిఫ్టింగ్ నేరానికి, పాల్పడినటువంటి ముద్దాయి అయిన గున్న అంజి ని ఈరోజు నంద్యాల టౌన్ నూనె పల్లి నందు అరెస్ట్ చేసారు. అతని వద్ద నుండి పై కేసులకు సంబంధించి సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు ను స్వాధీనపరచుకొని అరెస్ట్ చేయడమైనదని సంబంధిత యజమానులకు బంగారు ఆభరణాలు కోర్ట్ ద్వారా అప్పగించడం జరుగుతుందని కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ కర్నూల్ డీఎస్పీ కార్యాలయ%శీ%లో వివరాలు తెలిపారు.

# ఆదివాసీలు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి





## గిరిజన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఆదివాసీలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజున గిరిజనులు అందరూ వారి సంస్క ృతిని, వారికి ఉన్న హక్కులపై అవగాహన కల్పించుకోవడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.. గిరిజన సంక్షేమ శాఖ కు రెండున్నర సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ కమిషనర్ గా కూడ ఒకటిన్నర సంవత్సరం పాటు పని చేయడం జరిగిందన్నారు.. తాను పంచాయతీ రాజ్ శాఖకు డైరెక్టర్ గా ఉన్న సమయంలో తాండాలను పంచాయతీలుగా చేయాలనే అభ్యర్థనలు మొదటిగా అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చాయన్నారు.. సంబంధిత అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ద ృష్టికి తీసుకొని వెళ్లి సీఎం గారి ఆదేశాల ప్రకారం ఒకటే రోజు 508 తాండాలను పంచాయతీ లుగా చేయడం జరిగిందన్నారు.. దీని ద్వారా తాండాలలో స్వయం పాలన చేసుకోవడం జరుగుతోందన్నారు.. 2018- 19 సంవత్సరంలో 500, 250, 100 కంటే జనాభా తక్కువ ఉన్న తాండా లలో దశల వారీగా దాదాపుగా ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేయించడం జరిగిందన్నారు.. ఆ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఒకే రోజు 11 అవార్డ్ లను తీసుకోవడం జరిగిందన్నారు.. అప్పటి లాగే ఈ సంవత్సరం కూడా కర్నూలు జిల్లాలో రూ.120 కోట్లతో సిసి రోడ్లు వేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు.. ఇందులో ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన అప్పటి నుండి రోడ్లు లేని గ్రామాలను వెరిపై చేయించడం జరిగిందని, దాదాపుగా 29 గ్రామాలు వచ్చాయని, ఇందులో 14 గ్రామాలకు రోడ్లు వేయించడం జరిగిందన్నారు...మిగిలిన 15 రోడ్లు శాంక్షన్ చేసేందుకు గాను ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.. 10 వ తరగతిలో జిల్లా అంతట 86 శాతం ఉత్తీర?త సాధిస్తే గిరిజన సంక్షేమ శాఖ కి సంబంధించిన పాఠశాలల్లో 94 శాతం ఉత్తీర?త సాధించడం జరిగిందన్నారు.. గిరిజన విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...చదువు మాత్రమే జీవితంలో మనం ఏ స్థానంలో ఉండాలి అనేది నిర?యిస్తుందని కలెక్టర్ తెలిపారు.. సాంఘిక సంక్షేమ వసతి గ ృహాలను రూ. 8 కోట్ల రూపాయలతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు.. అదే విధంగా వంట సామాగ్రి, ఇతర వస్తువులను కూడా కొత్తవి తెప్పించడం జరిగిందన్నారు...అట్రాసిటీ యాక్ట్ కింద ఏ జిల్లాకి లేని విధంగా మన జిల్లాకు 4 కోట్ల రూపాయల పరిహారం మంజూరు చేయించడంతో పాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతరం గిరిజన సంక్షేమ నాయకులు తీసుకొని వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ... 500 ఎస్టి జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా డిక్లేర్ చేయడం జరిగిందని, దానితో పంచాయతీ నిధులు, స్వయం పరిపాలన అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. ఫ్లోరైడ్ సమస్యలు ఉన్న గ్రామాలలో ఆర్ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి సమస్యను తీరుస్తామని తెలియజేశారన్నారు. విద్యార్థులు ప్రస్తుతం మంచి స్థానంలో ఉన్న ఉద్యోగస్తులను, నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పల్లె క్రాంతి పథకంలో ఎస్టిలకు 100% సబ్సిడీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. తొలుత భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, గిరిజన పెద్దల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు..అనంతరం గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని 10వ తరగతిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు పురస్కారాలు అందజేశారు. అదే విధంగా జిల్లాలో గిరిజన అభ్యున్నతి కోసం క ృషి చేస్తున్న గిరిజన సంఘాల నాయకులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు శాలువతో సన్మానించారు. అంతకు ముందు లంబాడాహక్కుల పోరాట సమితి కైలాస నాయక్, ఎరుకల పోరాట సమితి స్టూడెంట్స్ అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు యోగేష్ నాయక్, రామచంద్రనాయక్, ట్రైబల్ వెలొరే ఫెడరేషన్ నాయకుడు సూర్య, డివిఎంసి మెంబర్ మాలతి లు ప్రసంగించి, వారి సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే ద ృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి కొండయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా స్థాయి అధికారులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గిరిజన సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..




## ఉపాధ్యాయుల యుటిఎఫ్ సంఘం 52వ ఆవిష్కరణ దినోత్సవం,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 10** ఉద్యోగ,ఉపాధ్యాయులకు అపరిష్క ృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దావీదు,జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు,కౌలన్న డిమాండ్ చేశారు. యుటిఎఫ్ 52వ ఆవిరావే దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయం లో భాస్కర్ బాబు, సోమప్ప సర్కిల్లో %చీ%.నాగమణి యూటీఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1974 యుటిఎఫ్ సంఘం ఆవిరవేంచిందని,ఏర్పడినప్పటి నుంచి ఉపాధ్యాయుల సంక్షేమం మరియు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు నిరంతరం క ృషి చేస్తూ హక్కులు,బాధ్యతలు రెండు నేత్రాలుగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని,పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,రిటర్మెంట్ అయిన ఉపాధ్యాయులకు గ్రాడ్యుటీ,పిఎఫ్ బకాయిలు చెల్లించాలని,%చీజూ% 20-20 పేరుతో ప్రభుత్వ పాఠశాలను బలహీనపరిచే విధానమును మానుకోవాలని,%లా%4 నందు ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసే చర్యలు మానుకోవాలని,బోధనేతర పనులు రద్దు చేయాలని,బదిలీ మరియు ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడిని వెంటనే క్రియేట్ చేయాలని,డీఎస్సీ నియామకాలను వెంటనే చేపట్టి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్రి రాజు,రామాంజనేయులు, లక్ష్మన్న,పెద్దారెడ్డి,నీలి నాగరాజు, ప్రశాంత్ భూపాల్,ప్రసాద్,సుధాకర్,భాగ్యరాజు,శాంతన్న,నరసింహులు, శంకరయ్య,మంజునాథ్,కెల్లెల రాజు,అబ్దుల్ రహిమాన్,హనీఫ్,నాగరాజు,బాలరాజు,మానుకింద రాజు,ఉసేని పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



**ఒంటిమిట్ట ప్రతినిధి:: ఆగస్టు 10 (పల్లె వెలుగు)** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , కడప మైనార్టీ నాయకులు అమిర్ బాబు, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ఏడాది సుపరిపాలనతో సంతోషంగా ఉన్న ప్రజల ఆశీస్సులు.. అభిమానాలతో ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నిక గెలవబోతున్నామని తెలిపారు. ప్రచారంలో భాగంగా ప్రజలనుంచి లభించిన స్పందన చూశాక.. చంద్రబాబు నాయకత్వంపై వారు ఎంత నమ్మకంతో ఉన్నారో అర్థమైందని. వారి అభిమానం.. ఆదరణ చూశాక ఒంటి మిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ విజయం నల్లేరుపై నడకే అనిపించిందని. పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలోనూ కూటమిఅభ్యర్థులదే ఘన విజయం అని. చంద్రబాబు నాయకత్వం.. ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన చూశాకే ఇంత నమ్మకంగా చెబుతున్నామన్నారు.





## ఏపీఎస్ఆర్టీసీ లో డ్రైవర్ పోస్టుల భర్తీకి ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయలేదు

### ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి

**నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 10: (పల్లె వెలుగు)** ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో డ్రైవర్ పోస్టుల భర్తీకి ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని ఏపీఎస్ఆర్టీసీ నంద్యాల జిల్లా ప్రజా రవాణా అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవర్ పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసినట్లు పర్సనల్ అధికారి తెలిపినట్లుగా ఒక దిన పత్రికలో వార్త ప్రచురితం కావడం జరిగిందన్నారు. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని.. పర్సనల్ అధికారి ఎలాంటి ప్రకటనను జారీ చేయలేదని, కావున ప్రజలు, నిరుద్యోగులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ఉప ఎంపీపీ నారాయణరెడ్డి



రాజుపాలెం మండలం ఆగస్టు 10 పల్లె వెలుగు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఉప ఎంపీపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా నారాయణరెడ్డి మాట్లాడుతూ త్రాగునీరు పారిశుద్ధ్యం ప్రజలకు మంచి వైద్య సదుపాయాలు అందించేందుకు పాటుపడాలన్నారు ప్రజా ప్రతినిధులు తెలిపే సమస్యల పరిష్కరించాలి అన్నారు ఎంపీడీవో రామనాథరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు మండల సమావేశానికి హాజరుకాని రోడ్డు భవనాల శాఖ అధికారులు మరియు ఆర్టీసీ అధికారులు సర్వ సభ్య సమావేశానికి గైర్హాజర్ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసినారు ఎంపీడీవో రామనాథరెడ్డి ఉన్నత అధికారులకు తెలుపడం జరుగుతుంది అన్నారు పంచాయతీరాజ్ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 69 పనులకు గాను 7.10 కోట్లు అభివ ృద్ధి నిధులు మంజూరు అయ్యాయి అన్నారు ఈ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు తార రోడ్లు నిర్మాణాలు చేపడతామన్నారు మండల వ్యవసాయ అధికారి శివరామక ృషా?రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్లో సాగైనా పంటలకు ఈక్రాప్ చేయించుకోవాలన్నారు పసల బీమాకు ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉంది అన్నారు ఈ సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి ఈ ఓ పి ఆర్ డి శాకీర్ అలీ ఖాన్ మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్లు పాల్గొన్నారు

## గుండె కు శస్త్ర చికిత్స చేయించుకున్న ఎమ్మెల్యే వరదరాదుల రెడ్డిని పరామర్శించిన కోలుసు పార్త సారధి మంత్రివర్యులు

ప్రొద్దుటూరు ఆగస్టు 10 పల్లె వెలుగు ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామం కామనూరులో విశ్రాంతి తీసుకుంటున్న ప్రొద్దుటూరు శాసనసభ్యులు శ్రీ నంద్యాల వరదరాజుల రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న రాష్ట్ర గ ృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి



## జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఫ్రీ స్కూల్స్ యాజమాన్యాలు పాటిస్తారా...

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట అధ్యక్షుడు జగన్...



కడప ఇన్చార్జ్ ఆగస్టు 10 పల్లె వెలుగు 11వ తేదీ నుండి అనుమతులు లేని ఫ్రీ స్కూల్స్ తెరవకూడదని డిఈఓ గారు ప్రకటించడం జరిగింది, అయితే జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు పాటిస్తారా లేదా పాటించని యాజమాన్యాలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారు వేచి చూడాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు కుప్పలు తిప్పలుగా పుట్టుకొస్తున్న ఫ్రీ స్కూల్స్ యాజమాన్యాలు ఈ స్కూల్స్ కి ప్రభుత్వ అనుమతులు లేనప్పటికీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడబడితే అక్కడ ఏర్పాటు చేసుకొని నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులు నిర్వహిస్తూ పుస్తకాలకు 1000 నుండి 1500 వరకు ఫీజు నర్సరీకి 20వేల నుండి 30 వేల వరకు వసూలు చేస్తున్నారని వారు విమర్శించారు, ఎటువంటి బిల్డింగ్ పర్మిషన్ అవసరం లేదు శానిటేషన్ అవసరం లేదు క్వాలిఫై టీచర్స్ అవసరంలే స్కూల్ గుర్తింపు అవసరము లేదు ఇవన్నీ అవసరం లేదు కాబట్టి వారి ఇష్టానుసారంగా నడుపుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారన్నారు, సోమవారం నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఫ్రీ స్కూల్ యాజమాన్యాలు ఓపెన్ చేస్తే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం...

# విజయవంతమైన క్యాన్సర్ వైద్య సదస్సు





### ఐఎంఏ నంద్యాల, ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆస్పత్రి, నంద్యాల గైనకాలజీ సొసైటీ,అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ ల సంయుక్త నిర్వహణ

### ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు: డాక్టర్ సి.ఎస్.కె. ప్రకాష్, కర్నూలు ప్రభుత్వ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్.

### వైద్యులు వైద్య విద్యా సదస్సులకు హాజరై ఆధునిక పరిజ్ఞానం పెంచుకోవాలి: డాక్టర్ రవి క ృష?, ఐఎంఏ రాష్ట మాజీ అధ్యక్షులు

నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 10 (పల్లె వెలుగు) ఉదయానంద ఆసుపత్రి అయిదవ వార్షికోత్సవం సందరరేగా ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్వహణలో, ఐఎంఏ నంద్యాల, నంద్యాల గైనకాలజీ సొసైటీ, హైదరాబాద్ అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి సమావేశ మందిరంలో "గరాశేయ క్యాన్సర్ చికిత్స: ఆధునిక వైద్య విధానాలు " అంశంపై నిర్వహించిన వైద్య సదస్సు విజయవంతమైంది. ఈ సందరరేగా ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కర్నూలు లోని రాష్ట్ర ప్రభుత్వ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ సీ.ఎస్.కె. ప్రకాష్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? ,ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ అధికార పరిశీలకులు డాక్టర్ మధుసూదన రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందరరేగా కర్నూలు రాష్ట్రస్థాయి క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే, ఔషధాలు,శస్త్ర చికిత్స,రేడియేషన్ విధానాలతో నయం చేయవచ్చని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తించడానికి విస్త ృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అవసరమన్నారు. ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ప్రారంభించిందని చెప్పారు. కర్నూలులో అత్యంత ఖరీదైన పరికరాలతో, వసతులతో క్యాన్సర్ ఆసుపత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ వైద్యులు నిరంతర వైద్య విద్యా సదస్సులకు హాజరై ఆధునిక వైద్య పరిణామాలు తెలుసుకోవాలని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం, సరైన సమయంలో అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ వైద్యులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోవడం తప్పనిసరని,ఆ సమయంలో వైద్య విద్యా సదస్సులకు హాజరైనట్టుగా సంవత్సరానికి ఆరు పాయింట్లు చొప్పున ఐదు సంవత్సరాలకు 30 పాయింట్లు కలిగి ఉండడం అవసరం అన్నారు. రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోకుండా వైద్య చికిత్సలు చేయడం చట్ట వ్యతిరేకమన్నారు. ఉదయానంద ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆసుపత్రి లో అన్ని రకాల అత్యాధునిక క్యాన్సర్ శస్త్ర చికిత్స వసతులను ఏర్పాటు చేశామని, అన్ని విభాగాలకు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు ఆసుపత్రిలో సేవలందిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత చికిత్సలు కూడా అందిస్తున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ దినకర్,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, కోశాధికారి డాక్టర్ సునీత, ఐ ఎం ఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన పాల్గొన్నారు.

**సదస్సులో ప్రసంగించిన వైద్య నిపుణులు:** ఈ సదస్సులో గరాశేయ క్యాన్సర్ కు సంబంధించిన వివిధ అంశాలపై ఉదయానందా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, శాంతిరాం వైద్య కళాశాల గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ హిందుమతి, శాంతిరాం వైద్య కళాశాల రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ లలిత, బెంగళూరు ఫోర్టిస్ క్యాన్సర్ ఆసుపత్రి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ దినకర్, ఉదయానంద మెడికల్ ఆంకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సుస్మిత, ఉదయానంద లాప్రోస్కోపిక్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, ఉదయానంద రేడియోథెరపీ నిపుణులు డాక్టర్ సురేఖ రెడ్డి, ఉదయానంద గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ గీతావాణి, కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల రేడియేషన్ క్యాన్సర్ విభాగం అధిపతి డాక్టర్ నిహారిక, ఉదయానంద రేడియేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సమీర్, ఉదయానంద పెయిన్ క్లినిక్ నిపుణులు డాక్టర్ సంపత్, డాక్టర్ పురోహిత్ మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా హాజరైన వైద్య ప్రతినిధులకు వివరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన సదస్సులో నంద్యాల, పరిసర ప్రాంతాల నుండి 300 మంది వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## విద్యార్థులును దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరాను సస్పెండ్ చేయాలి

### పిడియస్ యు రాష్ట ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న



ట కడప ఇన్చార్జ్ ఆగస్టు 10 పల్లె వెలుగు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా విద్యార్థులను ఇష్టానుసారంగా దాడి చేయడం సరైనది కాదని ఇంటర్ అధికారులు స్పందించి బాధ్యత ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం కడప నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ.. పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన విద్యార్థులను ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదుని సాకుతో లెక్చరర్ సాయిరాం సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా పలువురు విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా దాదాపు గంట పైగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, సరైనది కాదని ఇది మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి దాదాపు పది రోజులు కావస్తున్నా ఇంతవరకు ఇంటర్ అధికారులు పట్టినట్లు వ్యవహరించడం సిగ్గుచేటుని అన్నారు. కావును ఇంటర్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా బాధ్యత ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకుడు మహేష్ పిడిఎస్ యు నగర నాయకుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి శివ కళ్యాణ్ రెడ్డి



పులివెందుల ఆగస్టు 10 పల్లె వెలుగు పులివెందుల మండలం జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ అభ్యర్థి శివకళ్యాణ్ రెడ్డి విజయాన్ని సాధించేందుకు ఉత్సాహంగా మద్దతు తెలుపుతూ, ఓటర్లను కలుసుకుంటూ, హస్తం గుర్తు బ్యాలెట్ నంబర్ 3కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందరరేగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు ఇన్ఛార్జి శివమోహన్ రెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, పులివెందుల మండలం ఉపాధ్యక్షులు ఖాదర్, వేంపల్లి మండల అధ్యక్షులు రామక ృష?, వేముల మండల అధ్యక్షులు వెంకటేష్, లింగాల మండల అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, ముద్దనూరు మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, పెండ్లిమరి మండల అధ్యక్షులు మాసు తదితరులు పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమం ఎర్రబల్లి నల్లపురెడ్డి పల్లి కాలనీలో ఉత్సాహంగా సాగింది. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అభ్యర్థి గెలిచిన తర్వాత వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని నేతలు హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రమే అభివ ృద్ధి సాధించగలదని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వారు స్పష్టం చేశారు. అలాగే, కడప జిల్లా నాయకులు షామీర్ హుస్సేన్, సిద్ధిక్, ముబారక్, ఫైరోజ్, ఫజలుల్లా, చాన్, రెడ్డి, సుభాన్, సాయి, వినయ్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో భాగమై, గ్రామ ప్రజలతో సమావేశమై పార్టీ విధానాలు, అభ్యర్థి శివకళ్యాణ్ రెడ్డి వ్యక్తిత్వం, సేవా భావం, అభివ ృద్ధి పట్ల అంకితభావం గురించి వివరించారు. నాయకుల పిలుపుకు గ్రామస్థులు స్పందిస్తూ, పెద్ద సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది.

## నంద్యాల అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల సందరరేగా "రాష్ట్రస్థాయి పాటల పోటీలు విజయవంతం



నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 10 (పల్లె వెలుగు) నంద్యాల జిల్లా స్థానిక నంద్యాల పట్టణంలోని త్రినేత్ర లాడ్జ్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల అఖిల భారత చిరంజీవి యువత, మరియు జనసేన నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బహుమతి పబ్బతి రవికుమార్ వారి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి వారోత్సవ జన్మదిన వేడుకల సందరరేగా రాష్ట్రస్థాయి పాటల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి. రవికుమార్ మాట్లాడుతూ, చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని, మొదట చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, అన్నదాన కార్యక్రమాలు, అంతేకాకుండా, నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో రాష్ట్రస్థాయి సినిమా పాటలు పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలలో అధిక సంఖ్యలో పోటీలో పాల్గొని గెలుపొందిన ప్రధమ బహుమతి విజేతకు శ్రీమతి సి. కళ్యాణి సీనియర్ సంగీత విద్వాంసులు, 2000 రూపాయల నగదు బహుమతి చిరంజీవి ప్రశంస పత్రం, ద్వితీయ బహుమతి విజేత యు. శివకుమార్ నాయుడు కు 1500 రూపాయలు, చిరంజీవి ప్రశంసాపత్రం, త ృతీయ బహుమతి విజేతకు. బి. భవిత కు వెయ్యి రూపాయలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం మరియు ప్రోత్సాహక బహుమతి విజేత ఎస్. లలిత్ శ్రీరామ్ తగిన నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని, అంతేకాకుండా మెగాస్టార్ చిరంజీవి రాష్ట్రస్థాయి సినిమా పాటల పోటీలకు న్యాయ నిరే?తగా ప్రముఖ సీనియర్ గాయకులు ఎస్. ప్రభాకర్ సార్,జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా ఈ ఈ పోటీలో పాల్గొన్న ప్రధమ ద్వితీయ త ృతీయ విజేతలు, మరల సెమీఫైనల్స్ తాడేపల్లిగూడెంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో విజేతలక నిలిచిన వారిని, హైదరాబాద్ ఫైనల్ లో పాల్గొని విజేతగా నిలిచిన వారికి మెగాస్టార్ చిరంజీవి సినిమాలో పాటలు పాడే అవకాశం లభిస్తుందని ఈ సందరరేగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు మరియు జనసేన నాయకులు. మెగా స్టార్ చిరంజీవి సీనియర్ అభిమాని రెడ్ రోజ్ క ృష?, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవికుమార్,ఎన్సిసి ఆఫీసర్ పెద్ద స్వామి, దేవసం. గిరిబాబు, జనసేన నాయకులు, మిద్దె రామసుబ్బయ్య జనసేన నాయకులు, క్రీడాభారతి మెంబర్ వెంకటరమణ ఎన్.సి.సి. బ్లడ్ అచ్చు మరియు ఆర్జీఎఫ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ రతన్ కుమార్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ ఉద్యాన వనంలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవాలి

### సింగరేణి జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి ఆగస్టు 10 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజక వర్గం భూపాలపల్లి మున్సిపాలిటి కేంద్రమునకు చెందిన జయశంకర్ ఉద్యాన వన పార్క్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి జీ ఎం రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే జీఎస్సార్ పార్క్ అంతా తిరుగుతూ చెడిపోయినా జిమ్ కి సంబంధించిన ప్రతి పరికరం,ఇంకా అవసరమైన జిమ్ పరికరాలు ,అలాగే పార్క్ లో ఉన్నటువంటి సైడ్ డ్రైన్ మీద పైకప్పు పూర్తి గా నిర్మాణం చేయాలని అలాగే ఇక్కడ ఉన్నటువంటి క్యాంటీన్ ను వెను వెంటనే ఉపయోగం లోకి తీసుకొని రావాలి మరియు పార్క్ లో లైటింగ్, ఫౌంటెన్ లైటింగ్ లు సి ఎస్ ఆర్ నిధుల నుంచి వెంటనే అన్ని సౌకర్యాల ను అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సింగరేణి జనరల్ మేనేజర్ పాల్గొన్నారు.



## బండారి కొమురయ్య మృతదేహానికి నివాళు లు అర్పించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి ఆగస్టు 10 పల్లె వెలుగు ప్రతినిధి:** మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి కొమురయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అకారణంగా మరణించగా వారి మృతదేహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాళు లర్పించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండారి కొమురయ్య మరణము కాంగ్రెస్ పార్టీకి,నాకు వ్యక్తిగతముగా తీరని లోటు అని అన్నారు. కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.కొమురయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరంగయాత్రను విజయవంతం చేయండి



**భూపాలపల్లి ఆగస్టు 10 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందరరేగా హర్ ఘర్ తిరంగా యాత్ర నేడు నిర్వహించడం జరుగుతుందని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల ప్రాణత్యాగ ఫలితంగా వచ్చినటువంటి స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని కావున దేశంలో ఉన్న ప్రతి ఒక్క భారతీయుడు స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మరణించినటువంటి మహాను భావులను ఆదర్శంగా తీసుకొని మనం మన దేశాన్ని ఐకమత్యంగా అభివ ృద్ధి చేసుకోవాలని చిన్ననాటి నుండే దేశం ధర్మం దేశభక్తి అలవర్చుకోవాలి అని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కమిటీ లో నంద్యాల వాసులు





**విజయవాడ. ఆగస్ట్ 10. (పల్లె వెలుగు ):**గత కొన్ని సంవత్సరాలు గా గణేష్ ఉత్సవాల నిర్వహణలో మరియు సమన్వయం లో రాష్ట్ర స్థాయిలో ఉన్న గందరగోళాన్ని తొలగిస్తూ గణేశ్ ఉత్సవ సమితి రాష్ట్ర స్థాయి నూతన కమిటీ నియామకం జరిగింది.ఈ సందరరేగా విజయవాడ లెమన్ ట్రీ ప్రీమియర్ హెూటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ లో నంద్యాల నుండి రామక ృష? విద్య సంస్థల అధినేత డా గడ్డం రామక ృష? రెడ్డి ని ఉపాధ్యక్షులుగానూ, బేతంచెర్ల కు చెందిన బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి ని కార్యవర్గ సభ్యులుగానూ నియమించినట్టు విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విషు?వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం శుభపరిణామమని%ా% రాష్ట్ర ముఖ్యమంత్రి ని త్వరలో కలిసి గణేష్ మంటప నిర్వాహకులకు సరైన సూచనలు చేయటమే కాకుండా, మంటప నిర్వాహకులకు పూర్తి సహాయ సహకారాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని శాఖలకు మార్గదర్శకం చేసేలా ప్రయత్నం చేస్తామని డా: రామక ృషా? రెడ్డి తెలిపారు.

## పేదవారికి అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

### మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు ఆగస్టు 10 పల్లె వెలుగు** పేద మధ్యతరగతి వారికి సీఎం సహాయనిది ఎంతో తోడ్పడుతుందని పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ స్వగ ృహంలో నియోజకవర్గంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ( 11 లక్షల 50 వేల 350 రూపాయలు) 20 మంది బాధితులకు అందజేసినట్లు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తెలిపారు దూరు మండలానికి సంబంధించి ఇద్దరికీ 75 వేల రూపాయలు రెండు చెక్కులు అందించినట్లు టిడిపి మండల కన్వీనర్ రమణారెడ్డి తెలిపారు. పోలక నీరజాకు 40 వేల రూపాయలు చెక్కు ఆర్ల శ్రీనివాస్ యాదవ్ కు 35వేల రూపాయలు చెక్కును అందజేసినట్లు దూరు మండల టిడిపి కన్వీనర్ బురెడ్డి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీ సమాజానికి జీవితం అంకితం చేసిన గొప్ప వ్యక్తి శివశంకర్...





**- రాజ్యాధికారమే బహుజనులకు ముగింపని ఆత్మకథలో చెప్పిండ్లు**

**- ఆనాడే ఢిల్లీకి వెళ్లి నెహ్రూను కలిసిన చరిత్ర సమాజానికి తెలియదు**

**- అధికారం కోసం ఈనాడు మహనీయులను అగ్రవర్ణాలు వాడుకుంటాండ్లు**

**- న్యాయబద్ధమైన పోరాటంతో హక్కులు సాధనే శివశంకర్ ఆలోచన**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**భూపాలపల్లి ఆగస్టు 10 పల్లె వెలుగు ప్రతినిధి:** మున్నూరుకాపు కులంలో జన్మించినా బీసీ సమాజం కోసమే పుంజల శివ శంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని మహనీయుల చౌక్ లో బీసీల నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పుంజల శివ శంకర్, మాజీ ఎంపీ పూలన్ దేవి జయంతి సందరరేగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన పుంజాల శివ శంకర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1929లో రంగారెడ్డి జిల్లా మామిడిపల్లిలో జన్మించిన ఆయన అనేక కష్టాలు ఎదుర్కొంటు విద్యాభ్యాసం పూర్తి చేశారన్నారు. మాజీ మంత్రిగా, గవర్నర్‌గా, సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన ఆయన బీసీ సమాజం కోసం పరితపించేవాడన్నారు. రాజ్యాధికారమే బహుజనులకు ముగింపని తన ఆత్మకథలో చెప్పారని ఆయన గుర్తుచేశారు. న్యాయమూర్తిగా మొత్తం చేయలేకపోతున్నామని, రాజ్యాధికారమే మార్గమని చెప్పినట్లు ఆయన వివరించారు. 1953లో కాకా కలెల్కర్ కమిటి వేయగా 1955లో కమిటి రిపోర్ట్ వచ్చిందని తెలియడంతో గౌతం లచ్చన్నతో కలిసి ఆనాడే ఢిల్లీకి వెళ్లి నెహ్రూను కలిసి కమిటి రిపోర్ట్‌ను అమలు చేయాలని కోరిన సంగతి ఇప్పటి వరకు ఈ సమాజానికి తెలియదన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ సైతం చెప్పదని, మనం అడిగితే కానీ ఏదీ చేయరని, చెప్పరన్నారు.న్యాయబద్ధంగా పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలన్నదే శివ శంకర్ ఆలోచన అని, ఈ క్రమంలోనే ఏనాడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వ్యవహరించలేదని, నెహ్రూతో పాటు ముఖ్యమంత్రులు మోసం చేసినా పోరాటం ఆపలేదన్నారు. ఇప్పటి వరకు కాపు, బీసీ సామాజికవర్గం శివశంకర్ గురించి తెలుసుకోకపోవడం దురద ృష్టకరమన్నారు. ఇంత వెనుకబాటులో ఉన్నాం కనుకనే ఈనాడు అధికారం కోసం అగ్రవరా?లు మహనీయులను వాడుకుని అందలం ఎక్కుతున్నారన్నారు. మహనీయుల చరిత్ర తెలియకుండా చేసినోళ్లే వాళ్లను వాడుకుంటున్నారని, ఈ విషయం ఈ సమాజం గ్రహించడం లేదన్నారు. ఈ సమాజం కోసం చివరి శ్వాసవరకు పోరాటం చేసిన మహనీయుల గురించి పదేళ్లుగా చాటి చెప్తున్నామని, అయినా బీసీలకు అర్థం కావడం లేదన్నారు. బీసీ సమాజం కోసం పరితపించిన శివశంకర్ విగ్రహాన్ని గొప్పగా ఆవిష్కరించి వారి చరిత్ర చాటి చెప్పాలనే ఆలోచన తమదన్నారు. అలాగే మాజీ ఎంపీ పూలన్ దేవి ఈ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ అంతిమ లక్ష్యం చేరుకోవచ్చని చాటి చెప్పిందని, ఒక మహిళను కష్టపెడితే ఎంతకైనా తెగిస్తుందని, ఆటుపోటును ఎదుర్కొని అత్యున్నత స్థానమైన పార్లమెంట్‌లో కూర్చుందని ఆయన వివరించారు. భవిష్యత్ తరాలైనా బాంచెన్ బతుకులకు దూరం కావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగానే ముందుకువెళ్తానని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లాలో చోటుచేసుకున్న దొంగతనాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

### పట్టణ ప్రజల భద్రత కోసం పోలీస్ అధికారులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి



**భూపాలపల్లి ఆగస్టు 10 పల్లె వెలుగు ప్రతినిధి:** పట్టణం కేంద్రంలోనీ లక్ష్మీ నగర్ కాలనీలలో దొంగ తనాలు జరిగిన వారి ఇళ్ళలోకి ఆదివారం వెళ్ళి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ లక్ష్మీ నగర్ లో శనివారం రాత్రి 9 మంది ఇళ్లలో దొంగతనాలు జరగడం చాలా బాధాకరం అన్నారు.ఈ సంఘటనలు ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.పట్టణ ప్రజల భద్రత కోసం పోలీసులు మరింత కట్టుదిట్టమైన పహారా, సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి పూట పెట్రోలింగ్ చేయడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన కోరారు.అంతేకాక, దొంగతనాల వెనుక ఉన్న నేరగాళ్లను త్వరితగతిన పట్టుకుని, కఠిన శిక్షలు విధించాలనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనీ సూచించారు.ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## నేడు నిరసన ర్యాలీ బహిరంగసభను విజయవంతం చేయాలి

**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో మోసపోయిన తెలంగాణ ప్రజలకు, రైతులకు అండగా పోరాటంవ ృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల పెంపుకై %ఽ% కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలుకై నీ ధర్నా

**రైతు భరోసా ఎకరానికి 15000/- రూ? ఇస్తాం.**ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫి చేస్తాం. సన్నవడ్లకు 500 రూ? ల బోనస్ ఇస్తాం.వికలాంగులకు 6000/- రూ? పింఛన్ల పెంపు చేస్తాం. పాత పించన్లు 4000/- రూ? లకు పెంచుతాం.వ ృద్ధులకు, వితంతువులకు కొత్త పించన్లు ఇస్తాం.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.నిరుద్యోగులకు ప్రతి సం? జాబ్ క్యాలెండర్ వేస్తాం.మహాలక్ష్మి పథకంతో మహిళలకు 2500/- రూ? ఇస్తాం. హిందూ, మైనార్టి ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం ఇస్తాం.చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తాం..తెలంగాణ ఉద్యమకారులకు 25000/- రూ? పెన్షన్ ఇస్తాం.ఆటో డ్రైవర్లకు 12000/- రూ౹౹౹ జీవనభ ృతి అందిస్తాం.బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తాం.ఈబీసి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం.బెల్టు షాపులు పూర్తిగా రద్దు చేస్తాం. ఇలాంటి 420 గ్యారంటీల పేరుతో ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.



గద్దెనెక్కి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఒక్కటంటే ఒక్క పథకాన్ని కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేదు.గత పాలకుల మాదిరిగానే ఇప్పటి కాంగ్రెస్ పాలకులు తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు కేకే శ్రీనివాస్, శ్రీను,శ్రీనివాస్ బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విడాకుల రోజే హాలీవుడ్ నటికి డేటింగ్ ప్రపోజ్ చేసిన ట్రంప్!

ప్రముఖ హాలీవుడ్ నటి ఎమ్మా థాంప్సన్ తాజాగా ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన విడాకుల రోజున తనకు ఫోన్ చేసి డేట్‌కు ఆహ్వానించారని ఆమె తెలిపారు. ఎన్‌డీటీవీ నివేదిక ప్రకారం, ఈ విషయాన్ని ఎమ్మా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమె వివరణ ప్రకారం, తన వ్యక్తిగత జీవితంలో కష్టతరమైన రోజున ట్రంప్ ఆమెకు ఫోన్ చేసి స్నేహపూర్వకంగా మాట్లాడారు. ఆ సందరరేలో ఆమెను డేట్‌కు రమ్మని కోరినట్లు ఆమె చెప్పారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

## కృష్ణయ్య దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్



కడ్తాల్ ఆగస్ట్ 10 పల్లె వెలుగు దినపత్రిక కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన ఆవునిగౌని క ృష?య్య గౌడ్ శనివారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాక ృష? చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పీటీసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి క ృష?య్య గౌడ్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం క ృష?య్య కుటుంబానికి రాధాక ృష? చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రంగయ్య వసంత నాయకులు రమేష్ మల్లేష్ రవి రామచంద్రయ్య రవి రాములు రాజు శ్రీను కృష?య్య చందు శ్రీకాంత్ కిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం:



కల్వకుర్తి ఆగస్ట్10 పల్లె వెలుగు దినపత్రిక కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని గోళ్ళ బాలయ్య గారు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు గారి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ఆ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు మ ృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ కార్యకర్తలు పోతనపల్లి కృష?య్య, బండి లక్ష్మయ్య నాగేంద్రం, మాధవరెడ్డి, మెంట వెంకటేష్, పోతరపల్లి పరుశురాములు, తుమ్మల జంగయ్య ,మల్లేష,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకులు మృతి.. జయశంకర్ జిల్లాలో ఘటన..





భూపాలపల్లి ఆగస్టు 10 పల్లె వెలుగు ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మ ృతి చెందిన ఘటన జయశంకర్ జిల్లా గణపురం మండల%శీ%లో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. భూపాలపల్లి కార్ల్ మార్క్ కాలనీ చెందిన దాసరి జగదీష్ (21), మరో యువకుడు జగదీష్ (22) గణపురం నుంచి భూపాలపల్లి కి వెళుతు%శీ%డగామండలంలోని కోట కాల్వ వద్ద యువకులు అదుపు తప్పి పడిపోయారు. బైక్ పై మితిమీరిన వేగ%శీ% తో రావడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ప్రమాదం స్థలికి చేరుకొని క్షతగాత్రులను 108లో ఆస్పతికి తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరు మ ృతి చెందారు.

# అచ్చంపేట గడ్డ పై కాషాయ జెండా ఎగరేస్తా



## గువ్వల బాలరాజు గారు..

అచ్చంపేట ఆగస్టు10 పల్లె వెలుగు దినపత్రిక నేను, నాకోసం కాదు ం అచ్చంపేట కోసం 'కాషాయ జెండాను'అచ్చంపేట గడ్డపైన ఎగరేస్తా గువ్వల బాలరాజు గారు. కెసిఆర్ కుటుంబ వ్యక్తిగత స్వార్థం కోసం బీఎస్ఆర్ఎస్ పార్టీ నన్ను వాడుకుంది .. బీజేపీలో తన జర్నీని సామాన్య కార్యకర్త మాదిరిగా ప్రారంభిస్తానని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి సారధ్యంలో దేశ రక్షణ, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న బీజేపీలో సామాన్య కార్యకర్తగా ఉంటానని చెప్పారు. గత రెండు దశాబ్దాలు నిబద్ధన కలిగిన కార్యకర్తగా బీఆర్ఎస్ పార్టీలో పని చేశానని.. అదే స్ఫూర్తిని బీజేపీలోనూ కొనసాగిస్తానని చెప్పారు. తాను పార్టీ మారటానికి అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలకు చెప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు అచ్చంపేట ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు తాను ఇలా చేయటానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ముందే తెలిస్తే.. బీఆర్ఎస్ ప్లాన్ బీ అమలు చేసి తన ప్రతిష'ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందన్న కారణంతోనే ఎవరికీ చెప్పకుండా రిజైన్ చేసినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో తనకు చాలా ఏళ్ళుగా పరిచయం ఉందని.. ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తాను కొనసాగిస్తాని తెలంగాణ లో బీజేపీ విజయం అచ్చంపేట నియోజకవర్గం నుంచి మొదలవుతుంది అని తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్.రాంచందర్ రావు గారు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ గారు, ఎమ్మెల్సీ శ్రీ సి.అంజిరెడ్డి గారు, సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు గారు, మాజీ బీసీ కమిషన్ ఆచారి గారు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు గారు, రాష్ట్ర



అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి గారు, దిలీప్ చారి గారు సోలంకి శంకర్ గారు , ముక్తాల రేణయ్యా, బల్మూరు జానకి గంగిశెట్టి నాగరాజు, రంగినేని రవీందర్ , వరికుప్పల ఆంజనేయులు గారు నాగర్ కర్నూల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి గారు ,అచ్చంపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి , సోషల్ మీడియా టీం అచ్చంపేట మహిళా నాయకురాలు తేజశ్విని , అమర్ శివచంద్ర, చందూలాల్ , శ్రీను నాయక్ మంగ్య నాయక్ బాలాజీ ,తదితర సీనియర్ బిజెపి నాయకుల సమక్షంలో గువ్వల బాలరాజు గారు బిజెపి కండువా కప్పుకొని, బిజెపి సభ్యత్వం తీసుకొని కమలదళంలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంజారా సంస్కృతిని చాటి చెప్పే పండుగ తీజ్



పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ): బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో తీజ్ పండగ ముఖ్యమైనవి. శ్రావణమాసంలో పెళ్లికాని బంజారా అమ్మాయిలు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడు తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పీటీసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారసులుగా బంజారాల తమ సంస్క ృతి సాంప్రదాయం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కంకణ బదులు కావాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బంజారాలకు లిపి లేకున్నా వారి సంస్క ృతి సాంప్రదాయాల్లో, భాషలో ఏ మాత్రం మార్పు లేదని తెలిపారు. కలిసికట్టుగా అందరూ ఒక్కతాటిపైకొచ్చి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ నాయకులు పాండు నాయక్ శ్రీను నాయక్ శ్రీకాంత్ రాజు కిషన్ దీప్లా నాగ్య రేఖ్య భిక్య బలరాం విగ్నేష్ రమేష్ భీమ శ్రీను రెడ్యా దేవ్ లక్య శివ నాయకులు తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సంస్కృతిని చాటి చెప్పే పండుగ తీజ్ -ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**లంబాడీల సంస్కృతిని కాపాడడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి- మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్**
**తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక**

కడ్తాల్ ఆగస్టు10 పల్లె వెలుగు దినపత్రిక బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో తీజ్ పండగ ముఖ్యమైనవి. శ్రావణమాసంలో పెళ్లికాని బంజారా అమ్మాయిలు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడు తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారసులుగా బంజారాల తమ సంస్క ృతి సాంప్రదాయం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కంకణ బదులు కావాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బంజారాలకు లిపి లేకున్నా వారి సంస్కృతి సాంప్రదాయాల్లో, భాషలో ఏ మాత్రం మార్పు లేదని తెలిపారు. కలిసికట్టుగా అందరూ ఒక్కతాటిపైకొచ్చి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను



నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ నాయకులు పాండు నాయక్ శ్రీను నాయక్ శ్రీకాంత్ రాజు కిషన్ దీప్లా నాగ్య రేఖ్య భిక్య బలరాం విగ్నేష్ రమేష్ భీమ శ్రీను రెడ్యా దేవ్ లక్య శివ నాయకులు తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ): కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన ఆవునిగౌని క ృష?య్య గౌడ్ శనివారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాక ృష? చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి కృష?య్య గౌడ్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం కృష?య్య కుటుంబానికి రాధాకృష? చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రంగయ్య వసంత నాయకులు రమేష్ మల్లేష్ రవి రామచంద్రయ్య రవి రాములు రాజు శ్రీను కృష?య్య చందు శ్రీకాంత్ కిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల్ జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 10, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వెలేరే అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని ఆదివారం జిల్లా కేంద్రంలో హై లైఫ్ ఫంక్షన్ హాల్ లో(ఎలక్షన్స్) నిర్వహించారు. ఈ ఎన్నికలు టిటిసిడిఏ పరిశీలకులు వినోద్, రాజేందర్ పర్యవేక్షణలో నిర్వహించారు. అధ్యక్షుడుగా మోటూరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గా తోగరి సుధాకర్, కోశాధికారిగా గుడెల్లి రాజేంద్రప్రసాద్ లను ఏకగ్రీవంగ నియమితులయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకులకు నూతన కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ..... మంచిర్యాల జిల్లాలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహకరిస్తామని, మా మీద నమ్మకంతో మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ హ ృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

### పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 10, పల్లె వెలుగు ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మర్ఫ్ భవన్ లో కరపత్రాలు విడుదలలి చేసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.....ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని,గురుకులాలకు పక్క భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా చూడాలి.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ఖాళీగా ఉన్న టీచర్, ఎమ్. ఈ. ఓ, డి. ఈ. ఓ, పోస్టులను భర్తీ చేయాలి.పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమలు నిర్వహించడానికి, భవిష్యత్ కార్యాచరణ నిర్మించుకోవడానికి జరుపబోయే పి డి ఎస్ యు రాష్ట్ర రాజకీయ, శిక్షణ తరగతుల విజయవంతం కై మంచిర్యాల జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యాసంస్థలు ఆర్థికంగా, హార్థికంగాలి సహకరించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పి. సికిందర్,డి.రాజ్ కుమార్, జిల్లా నాయకులు కార్తీక్, వంశీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల సందరరేగా "రాష్ట్రస్థాయి పాటల పోటీలు విజయవంతం





నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు 10 (పల్లె వెలుగు) నంద్యాల జిల్లా స్థానిక నంద్యాల పట్టణంలోని త్రినేత్ర లాడ్జ్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల అఖిల భారత చిరంజీవి యువత, మరియు జనసేన నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బహుమతి పబ్బతి రవికుమార్ వారి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి వారోత్సవ జన్మదిన వేడుకల సందరరేగా రాష్ట్రస్థాయి పాటల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి. రవికుమార్ మాట్లాడుతూ, చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని, మొదట చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, అన్నదాన కార్యక్రమాలు, అంతేకాకుండా, నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో రాష్ట్రస్థాయి సినిమా పాటలు పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలలో అధిక సంఖ్యలో పోటీలో పాల్గొని గెలుపొందిన ప్రథమ బహుమతి విజేతకు శ్రీమతి సి. కళ్యాణి సీనియర్ సంగీత విద్వాంసులు, 2000 రూపాయల నగదు బహుమతి చిరంజీవి ప్రశంస పత్రం, ద్వితీయ బహుమతి విజేత యు. శివకుమార్ నాయుడు కు 1500 రూపాయలు, చిరంజీవి ప్రశంసాపత్రం, త ృతీయ బహుమతి విజేతకు. బి. భవిత కు వెయ్యి రూపాయలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం మరియు ప్రోత్సాహక బహుమతి విజేత ఎస్. లలిత్ శ్రీరామ్ తగిన నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని, అంతేకాకుండా మెగాస్టార్ చిరంజీవి రాష్ట్రస్థాయి సినిమా పాటల పోటీలకు న్యాయ నిరే?తగా ప్రముఖ సీనియర్ గాయకులు ఎస్. ప్రభాకర్ సార్,జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా ఈ ఈ పోటీలో పాల్గొన్న ప్రధమ ద్వితీయ త ృతీయ విజేతలు, మరల సెమీఫైనల్స్ తాడేపల్లిగూడెంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో విజేతలక నిలిచిన వారిని, హైదరాబాద్ ఫైనల్ లో పాల్గొని విజేతగా నిలిచిన వారికి మెగాస్టార్ చిరంజీవి సినిమాలో పాటలు పాడే అవకాశం లభిస్తుందని ఈ సందరరేగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు మరియు జనసేన నాయకులు. మెగా స్టార్ చిరంజీవి సీనియర్ అభిమాని రెడ్ రోజ్ క ృష?, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవికుమార్,ఎన్సిసి ఆఫీసర్ పెద్ద స్వామి, దేవసం. గిరిబాబు, జనసేన నాయకులు, మిద్దె రామసుబ్బయ్య జనసేన నాయకులు, క్రీడాభారతి మెంబర్ వెంకటరమణ ఎన్.సి.సి. బ్లడ్ అచ్చు మరియు ఆర్జీఎఫ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ రతన్ కుమార్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.









